సమగ్ర క్యాబిన్ అత్యుత్తమత కేంద్రం ఏర్పాటుకు యూయూడీఎస్ ఏరోతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న జీఎంఆర్ ఏరో టెక్నిక్

హైదరాబాద్, అక్టోబర్ 14, 2026: భారతదేశంలోని ప్రముఖ విమానయాన నిర్వహణ, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) సేవల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్ (జీఏటీ), ఫ్రాన్స్‌కు చెందిన విమానయాన మరియు ఏరోస్పేస్ సంస్థ యూడీఎస్ ఏరోతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ (ఈఏఎస్ఏ) నుంచి పార్ట్ 21జే డిజైన్ ఆర్గనైజేషన్ అప్రూవల్ (డీఓఏ), పార్ట్ 21జీ ప్రొడక్షన్ ఆర్గనైజేషన్ అప్రూవల్ (పీఓఏ) పొందిన సంస్థ యూయూడీఎస్ ఏరో. ఈ భాగస్వామ్యం ద్వారా భారతదేశంలో అధునాతన విమాన క్యాబిన్ అంతర్గత భాగాలకు సంబంధించిన సామర్థ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ భాగస్వామ్యంలో భాగంగా, హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరో టెక్నిక్ కేంద్రంలో సమగ్ర క్యాబిన్ అత్యుత్తమత కేంద్రం **(ఇంటిగ్రేటెడ్ క్యాబిన్ ఎక్సలెన్స్ సెంటర్)** ఏర్పాటుకు జీఎంఆర్ ఏరో టెక్నిక్, యూయూడీఎస్ ఏరో కలిసి పనిచేయనున్నాయి. ఈ సహకారం విమాన క్యాబిన్ అంతర్గత భాగాల రూపకల్పన, మార్పులు, ధ్రువీకరణ, మరమ్మతులు, పునరుద్ధరణకు సంబంధించిన ఆధునిక మార్పులు, పునరుద్ధరణ పనులు, తయారీ మరియు అమరికపై దృష్టి సారించనుంది.

క్యాబిన్ అంతర్గత భాగాల రూపకల్పన, ఇంజినీరింగ్, ధ్రువీకరణ మరియు ఉత్పత్తి రంగాల్లో యూయూడీఎస్ ఏరోకు ఉన్న నైపుణ్యాన్ని, జీఎంఆర్ ఏరో టెక్నిక్‌కు ఇప్పటికే ఉన్న ఎంఆర్ఓ మౌలిక సదుపాయాలు మరియు కార్యకలాపాల సామర్థ్యాలతో ఈ భాగస్వామ్యం సమన్వయం చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా విమానయాన సంస్థలు మరియు విమానాల నిర్వాహకులకు క్యాబిన్ అంతర్గత భాగాలకు సంబంధించిన సమగ్ర పరిష్కారాలను అందించనున్నారు.

ఈ భాగస్వామ్యంపై జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రెసిడెంట్ & అకౌంటబుల్ మేనేజర్ అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ, *"యూయూడీఎస్ ఏరోతో మా సహకారం విమాన క్యాబిన్ అంతర్గత భాగాలకు సంబంధించిన మా సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయి. యూడీఎస్ ఏరోకు ఉన్న రూపకల్పన మరియు ధ్రువీకరణ నైపుణ్యాలను, జీఎంఆర్ ఏరో టెక్నిక్‌కు ఉన్న నిరూపిత ఎంఆర్ఓ సామర్థ్యాలతో సమన్వయం చేయడం ద్వారా, భారతదేశం అంతటా మరియు అంతర్జాతీయ మార్కెట్లలోని వినియోగదారులకు అధిక నాణ్యతతో కూడిన సమగ్ర క్యాబిన్ పరిష్కారాలను అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు.*

యూయూడీఎస్ ఏరో గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు మిడిల్ ఈస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ అషేన్ గుణరత్న మాట్లాడుతూ, *"హైదరాబాద్‌లో సమగ్ర క్యాబిన్ అత్యుత్తమత కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం మాకు సంతోషంగా ఉంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారత విమానయాన మార్కెట్ పట్ల యూడీఎస్ ఏరోకు ఉన్న దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అలాగే, క్యాబిన్ రూపకల్పన, ఇంజినీరింగ్, ధ్రువీకరణ, తయారీ మరియు ఎంఆర్ఓ రంగాల్లో పరస్పరపూరకమైన సాంకేతిక సామర్థ్యాలను ఒకచోటకు తీసుకువస్తుంది. ఇరు సంస్థలు కలిసి వినూత్నమైన, ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రమైన క్యాబిన్*

పరిష్కారాలను అభివృద్ధి చేయడం, సాంకేతిక సామర్థ్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడం, మా వినియోగదారులకు మరియు ఇరు సంస్థలకు స్థిరమైన విలువను సృష్టించడం, అలాగే ఉమ్మడి వృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని పేర్కొన్నారు.

\

ఈ సహకారం జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రత్యేక విమానయాన సేవల పరిధిని విస్తరించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. అదే సమయంలో, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఎంఆర్ఓ వ్యవస్థలో ప్రపంచ స్థాయి సామర్థ్యాలను సృష్టించాలన్న సంస్థ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.

About GMR Aero Technic:

GMR Aero Technic, a division of GMR Air Cargo and Aerospace Engineering Ltd, is India's largest third-party MRO service provider. The company offers base maintenance for narrow body aircraft, specialized services such as structural repairs, avionics upgrades, component repairs and aircraft painting. It also provides line maintenance services in 14 airports in India and 1 in Nepal, serving a total of 50+ customers/airlines. This is approved by nearly 30 global regulators, including EASA, FAA, DGCA, and DGAQA. The GMR School of Aviation, approved by both DGCA and EASA, offers Aircraft Maintenance Engineering licenses and corporate training programs. It is set to serve as a Centre of Excellence for the aerospace industry, producing industry-ready engineers and technicians.

For further details, please contact:

Sangeetha CR Head - Corporate Communications (GHIAL) & Subsidiaries | Nagpur | Vizag Email: Sangeetha.CR@gmrgroup.in Phone: 040 67395630	**Aditi Basak** Lead – PR & Communications (GHIAL) Email: Aditi.Basak@gmrgroup.in M: 9830568840	**Akshay Pawar** AM – PR& Communications (GHIAL) Email : akshay.pawar@gmrgroup.in M: 7416874744